తెలంగాణ రీజినల్ కమిటీ ఏ సంవత్సరంలో ఏర్పడింది?

1. **యూఎన్ దేబర్ కమిటీలో కింది వారిలో సభ్యులుగా ఉన్నవారు?**
ఎ) నెహ్రూ, సర్దార్ పటేల్, రాజేంద్ర ప్రసాద్
బి) నెహ్రూ, మౌలానా ఆజాద్, గోవింద్ వల్లభ్ పంత్
సి) మౌలానా ఆజాద్, గోవింద్ వల్లభ్ పంత్, రాజాజీ
డి) నెహ్రూ, సర్దార్ పటేల్, మౌలానా ఆజాద్
జవాబు – బి

వివరణ – యూఎన్ దేబర్ కమిటీ
1. అప్పట్లో ఆంధ్రరాష్ట్రం, హైదరాబాద్ రాష్ట్రం రెండు ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది
2. కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం నాటి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు యూఎన్ దేబర్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పరిచి పునర్విభజన సమస్యను నివేదించారు
3. యూఎన్ దేబర్ కమిటీలో నెహ్రూ, మౌలానా ఆజాద్, గోవింద్ వల్లభ్ పంత్ సభ్యులుగా ఉన్నారు
4. 1955-56 మధ్య కేంద్ర నాయకులు హైదరాబాద్ వచ్చి అనేక పర్యాయాలు చర్చలు జరిపారు
5. కేంద్ర పార్టీ సీనియర్ నాయకుడు మౌలానా ఆజాద్ ఆంధ్రాతో తెలంగాణ ప్రాంత విలీనాన్ని వ్యతిరేకించారు కానీ నెహ్రూ రంగంలోకి దిగి మౌలానా ఆజాద్ నచ్చజెప్పడం, ఫలితంగా విశాలాంధ్ర ఏర్పాటుకు అనుకూలంగా కేంద్ర నాయకత్వం నిర్ణయించింది.

2. **పెద్ద మనుషుల ఒప్పందం గురించి 'ది స్ట్రగుల్ ది బిట్రేయల్' అనే గ్రంథంలో ఎవరు ప్రస్తావించారు?**
ఎ) బూర్గుల రామకృష్ణారావు
బి) కేవీ రంగారెడ్డి
సి) పీవీ నరసింహారావు
డి) ఎన్‌జీ రంగా
జవాబు : బి

వివరణ : పెద్ద మనుషుల ఒప్పందం – 1956
- ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ అతిథి గృహంలో 1956, ఫిబ్రవరి 20న ఆంధ్ర, తెలంగాణ నాయకుల మధ్య పెద్దమనుషుల ఒప్పందం జరిగింది
- కేంద్ర హోం మంత్రి గోవింద్ వల్లభ్ పంత్ సమక్షంలో ఈ చర్చలు జరిగాయి
- ఈ సమావేశానికి హాజరైన నాయకులు తెలంగాణ ప్రాంతానికి చెందినవారు...
1. బూర్గుల రామకృష్ణారావు
2. కేవీ రంగారెడ్డి
3. మర్రిచెన్నారెడ్డి
4. జేవీ నర్సింగరావు

ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు
5. బెజవాడ గోపాల్ రెడ్డి
6. నీలం సంజీవరెడ్డి
7. సర్దార్ గౌతు లచ్చన్న
8. అల్లూరి సత్యనారాయణరాజు
- పెద్ద మనుషుల ఒప్పందంలో అంగీకారం కుదిరిన 14 అంశాలపై 8 మంది సంతకాలు చేశారు
- అయితే ఈ ఒప్పందంపై సంతకం చేసిన వారందరు కాంగ్రెస్ పార్టీ వారు కావడం, మిగతా పార్టీల ప్రతినిధులకు ఈ సమావేశంలో ప్రాతినిధ్యం లేకపోవడం గమనించాల్సిన విషయం

నోట్: గౌతు లచ్చన్న కృషికార్ లోక్‌పార్టీ నాయకుడు. ఈ పార్టీ కాంగ్రెస్ భాగస్వామ్య పార్టీ
- ఈ ఒప్పందం గురించి కేవీ రంగారెడ్డి 'ది స్ట్రగుల్ ది బిట్రేయల్ ' అనే గ్రంథంలో పేర్కొన్నాడు

3. **కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
1. 1956, ఆగస్టు 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిల్లును రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ ఆమోదించారు
2. 1956, నవంబర్ 26న జవహర్‌లాల్ నెహ్రూ హైదరాబాద్ రాజధానిగా కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రారంభోత్సవం చేశారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : ఎ

వివరణ : 1956, ఆగస్టు 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిల్లును రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ ఆమోదించారు
- 1956, నవంబర్ 1న జవహర్‌లాల్ నెహ్రూ హైదరాబాద్ రాజధానిగా కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రారంభోత్సవం చేశారు
- ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి
రాజధాని – హైదరాబాద్
తొలి ముఖ్యమంత్రి – నీలం సంజీవరెడ్డి
తొలి గవర్నర్ – సీఎం త్రివేది
తొలి స్పీకర్ – అయ్యదేవర కాళేశ్వరరావు
తొలి డిప్యూటీ స్పీకర్ – కల్లూరి సుబ్బారావు
తొలి ప్రతిపక్షనేత – పుచ్చలపల్లి సుందరయ్య
- శాసనమండలి తొలి చైర్మన్ మాడపాటి హనుమంతరావు శాసనమండలి తొలి డిప్యూటీ చైర్మన్ – కొండా లక్ష్మణ్ బాపూజీ
- ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు సందర్భంగా దాశరథి రంగాచార్య 'ఎన్నినాళ్ల స్వప్నమిది' అనే గేయాన్ని రచించాడు

4. **1958, ఫిబ్రవరి 1న భారత రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు ద్వారా ఏపీలో ఏ ప్రాంతీయ సంఘం ఏర్పాటు చేసింది?**
ఎ) రాయలసీమ ప్రాంతీయ సంఘం
బి) కోస్తా ప్రాంతీయ సంఘం
సి) తెలంగాణ ప్రాంతీయ సంఘం
డి) ఆంధ్ర ప్రాంతీయ సంఘం
జవాబు : సి

వివరణ : రాష్ట్రపతి ఉత్తర్వులు (1958)
- 1958, ఫిబ్రవరి 1న భారత రాష్ట్రపతి జారీ చేసిన ది ఆంధ్రప్రదేశ్ రీజినల్ కమిటీ ఆర్డర్ – 1958 ఉత్తర్వు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేశారు
- పెద్ద మనుషుల ఒప్పందంలోని 14 అంశాల్లో 9వ అంశంగా తెలంగాణ ప్రాంతీయ మండలి ఏర్పాటును ప్రతిపాదించారు. కానీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చట్టంలో తెలంగాణ ప్రాంతీయ కమిటీగా మారింది
- ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి తెలంగాణ ప్రాంతీయ కమిటీకి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. ఈ సంఘానికి 1958లో చట్టబద్ధత లభించినప్పటికీ దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కార్యవర్గాన్ని నియమించాడు. తద్వారా తెలంగాణ ప్రాంతీయ సంఘం 1960లో ప్రాణం పోసుకొంది.

5. **తెలంగాణ ప్రాంతీయ కమిటీ నిర్మాణానికి సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలంగాణ ప్రాంతీయ కమిటీ మొత్తం 25 మంది సభ్యులు ఉంటారు
2. ఆరుగురు సభ్యులు తెలంగాణ ప్రాంత శాసనసభ్యులు లేదా పార్లమెంట్ సభ్యులు అయి ఉండాలి
3. ఆరుగురు సభ్యులు శాసనసభ్యులు కానివారు ఉంటారు. వీరిని తెలంగాణ శాసనసభ్యులు ఎన్నుకొంటారు
4. ముఖ్యమంత్రి లేదా ఉపముఖ్యమంత్రి ఎవరు తెలంగాణకు చెందినవారైతే వారు ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవే బి) 2, 4 సరైనవే
సి) 2, 3, 4 సరైనవి డి) 1, 2, 3, 4
జవాబు : బి

వివరణ : తెలంగాణ ప్రాంతీయ కమిటీ నిర్మాణం
- తెలంగాణ ప్రాంతీయ కమిటీలో మొత్తం 20 మంది సభ్యులు ఉంటారు. వీరి ఎన్నిక కింది విధంగా ఉంటుంది
- 9 మంది సభ్యులు తెలంగాణలోని నాటి తొమ్మిది జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ 9 మంది తెలంగాణ శాసనసభ్యులు 9 తెలంగాణ జిల్లాల నుంచి విడివిడిగా తెలంగాణ ప్రాంత శాసన సభ్యులందరూ కలిసి ఎన్నుకొంటారు
- ఆరుగురు సభ్యులు తెలంగాణ ప్రాంత శాసనసభ్యులు లేదా పార్లమెంట్ సభ్యులు అయి ఉండాలి. వీరిని తెలంగాణ ప్రాంత శాసన సభ్యులందరూ కలిసి ఎన్నుకోవాలి
- ఐదుగురు సభ్యులు శాసనసభ్యులు కానివారు ఉంటారు. వీరిని తెలంగాణ శాసనసభ్యులు ఎన్నుకొంటారు
- తెలంగాణ ప్రాంత మంత్రులందరూ ఈ మండలిలో పదవీరీత్య సభ్యులుగా ఉంటారు
- ముఖ్యమంత్రి లేదా ఉపముఖ్యమంత్రి ఎవరు తెలంగాణకు చెందినవారైతే వారు ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు

6. **కింది వాక్యాల్లో సరికానిది గుర్తించండి.**
1. తెలంగాణ రీజినల్ కమిటీ మొదటి అధ్యక్షుడిగా కాంగ్రెస్ అభ్యర్థి కే అచ్యుతరెడ్డి కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి ప్రతాప్ రెడ్డిపై గెలిచాడు
2. మొదటి ఉపాధ్యక్షురాలిగా 'మాసుమా బేగం' ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : ఎ

వివరణ – మొదటి చైర్మన్
- 1958, మార్చి 31న జరిగిన తెలంగాణ రీజినల్ కమిటీ సమావేశానికి మంత్రి మెహిదీ నవాజ్ జంగ్ అధ్యక్షత వహించాడు. ఈ సమావేశంలోనే చైర్మన్ ఎన్నిక జరిగింది.
- తెలంగాణ రీజనల్ కమిటీ మొదటి అధ్యక్షుడిగా కాంగ్రెస్ అభ్యర్థి కే అచ్యుతరెడ్డి కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి రావి నారాయణ రెడ్డిపై గెలిచాడు. ఈ ఎన్నికల్లో అచ్యుతరెడ్డికి 63 ఓట్లు రాగా, రావి నారాయణ రెడ్డికి 22 ఓట్లు మాత్రమే వచ్చాయి.
- ఉపాధ్యక్షురాలిగా మాసుమా బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నోట్: కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా చైర్మన్ పదవికి పోటీ చేసేందుకు కే అచ్యుత రెడ్డి , బీవీ గురుమూర్తి పై కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఎన్నికల్లో గెలిచాడు.

7. **కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలంగాణ ప్రాంతానికి చెందిన ముసాయిదా బిల్లు లేదా ఆర్థిక బిల్లులు తెలంగాణ ప్రాంతీయ కమిటీ ఆమోదం పొందాల్సి ఉంటుంది
2. తెలంగాణకు సంబంధించి ఆర్థిక సంబంధం కాని బిల్లులను ప్రాంతీయ బిల్లు అంటారు
3. ఏదైనా బిల్లు ప్రాంతీయ బిల్లు అవునా కాదా అని సందిగ్ధత వచ్చినప్పుడు స్పీకర్ నిర్ణయాధికారం ఉంటుంది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3 సరైనవి
జవాబు : ఎ

వివరణ : ప్రాంతీయ బిల్లు, ద్రవ్య బిల్లు
- తెలంగాణ ప్రాంతానికి చెందిన ముసాయిదా బిల్లు లేదా ఆర్థిక బిల్లులు తెలంగాణ ప్రాంతీయ కమిటీ ఆమోదం పొందాల్సివస్తుంది.
- తెలంగాణకు సంబంధించి ఆర్థిక సంబంధం కాని బిల్లులను ప్రాంతీయ బిల్లు అంటారు. ఈ ప్రాంతీయ బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టే ముందు తప్పకుండా తెలంగాణ ప్రాంతీయ కమిటీ ఆమోదాన్ని పొందాలి.
- ఏదైనా బిల్లు ప్రాంతీయ బిల్లు అవునా కాదా అని సందిగ్ధత వచ్చినప్పుడు గవర్నర్‌కు నిర్ణయాధికారం ఉంటుంది
- తెలంగాణ ప్రాంతీయ సంఘం పరిధిలోకి కొన్ని బిల్లులు రావు

8. **పెద్దమనుషుల ఒప్పందంలోని ఏ అంశాలు ప్రభుత్వ సేవలకు సంబంధించినవి?**
ఎ. 2, 3, 6 బి. 4, 5, 7
సి. 1, 5, 8 డి. 3, 6, 9
జవాబు : బి

వివరణ : ప్రభుత్వ సర్వీసులు
- పెద్దమనుషుల ఒప్పందంలోని 4, 5, 7 అంశాలు ప్రభుత్వ సర్వీసులకు సంబంధించినవి. కానీ ప్రాంతీయ కమిటీని ఏర్పాటుచేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్‌ల ప్రస్తావన లేదు. ప్రాంతీయ సంఘం ఏర్పడ్డాక ప్రభుత్వ సర్వీస్ విషయాలను చర్చించేది కానీ సర్వీస్ విషయాలు ప్రాంతీయ కమిటీ పరిధిలోకి రాదని ప్రభుత్వం వాదించేది. ప్రాంతీయ కమిటీకే ఆ అధికారం ఉందని టీఆర్ఎస్ వాదించింది.

9. **తెలంగాణ రీజినల్ కమిటీ అధ్యక్షులను వారి పదవీకాలంలో జతపరచండి.**
1. కే అచ్యుత్ రెడ్డి ఎ. 1958-62
2. టీ హయగ్రీవాచారి
బి. 1962-67
3. కోదాటి రాజమల్లు
సి. 1967-72
4. జే చొక్కారావు డి. 1972-73
ఎ) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
బి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
సి) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
డి) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
జవాబు : ఎ

వివరణ –
- కే అచ్యుత్ రెడ్డి : 1958-62
- టీ హయగ్రీవాచారి : 1962-67
- కోదాటి రాజమల్లు : 1967-72
- జే చొక్కారావు : 1972-73

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



గ్రూప్-1 ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

విద్య, ఉద్యోగ సమాచారం

ఐవోసీఎల్‌లో...

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్)లో స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 246
- **పోస్టులు:** జూనియర్ ఆపరేటర్, జూనియర్ అటెండెంట్, జూనియర్ బిజినెస్ అటెండెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 23
- **వెబ్‌సైట్:** https://iocl.com

హెచ్‌పీసీఎల్‌లో...

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 234
- **పోస్టులు:** జూనియర్ ఎగ్జిక్యూటివ్
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్ టెక్నాలజీ, ఇన్‌స్ట్రుమెంటేషన్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 14
- **వెబ్‌సైట్:** https://www.hindustanpetroleum.com

సీడాక్‌లో..

బెంగళూరులోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 124
- **పోస్టులు:** ప్రాజెక్ట్ ఇంజినీర్, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ సపోర్ట్ స్టాఫ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 20
- **వెబ్‌సైట్:** https://careers.cdac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ : జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

నేచురల్ స్కావెంజర్స్‌గా వేటిని పేర్కొంటారు?

1. **బ్రంట్‌లాండ్ కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?**
1. 1985 2. 1987
3. 1989 4. 1990

2. **ఏ సమావేశాన్ని 'మాగ్నాకార్టా ఆఫ్ ఎన్విరాన్‌మెంట్'గా వ్యవహరిస్తారు?**
1. స్టాక్‌హోం కాన్ఫరెన్స్
2. రియో కాన్ఫరెన్స్
3. మాంట్రియల్ కాన్ఫరెన్స్
4. నగోయా కాన్ఫరెన్స్

3. **స్టాక్‌హోం సమావేశంలో పాల్గొన్న భారత ప్రధానమంత్రి?**
1. రాజీవ్‌గాంధీ 2. ఇందిరాగాంధీ
3. పీవీ నరసింహారావు 4. చంద్రశేఖర్

4. **ఏ సంస్థ మోటో 'Only One Earth'గా ఉంది?**
1. IPCC 2. UNFCCC
3. UNEP 4.WMO

5. **బ్రంట్‌లాండ్ కమిషన్ రిపోర్టును ఏ విధంగా పిలుస్తారు?**
1. Our Future
2. Our Common Future
3. Our Earth 4. Our Nature

6. **ఓజోన్ పొర రక్షణకు సంబంధించి మాంట్రియల్ ప్రొటోకాల్ ఏ సంవత్సరంలో తీసుకొచ్చారు?**
1. 1987 2. 1992
3. 1990 4. 1997

7. **ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీ కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?**
1. ముస్సోరి 2. సిమ్లా
3. శ్రీనగర్ 4. డెహ్రాడూన్

8. **హైదరాబాద్‌లో CBD సదస్సు ఏ సంవత్సరంలో జరిగింది?**
1. 2010 2. 2012
3. 2014 4. 2008

9. **COP-26 సమావేశానికి సంబంధించి సరికానిది?**
1. ఈ సమావేశం గ్లాస్గోవ్‌లో జరిగింది
2. 2030 నాటికి కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను 45 శాతానికి తగ్గించడం
3. ఇది పారిస్ ఒప్పందం దిశగా జరిగింది
4. 2030 నాటికి కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను సున్నా శాతానికి తీసుకురావడం

10. **కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**
1. మొదటి జీవ వైవిధ్య సదస్సు- బహామాస్
2. COP-26 సమావేశం- గ్లాస్గోవ్
3. మాంట్రియల్ ప్రొటోకాల్-కెనడా
4. మొదటి పర్యావరణ సమావేశం- రియోడిజనీరో

11. **కింది వాటిలో సరికానిది ఏది?**
1. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం థీమ్: 'వెట్‌ల్యాండ్స్ అండ్ వాటర్'
2. ప్రపంచ అటవీ దినోత్సవం థీమ్: 'ఫారెస్ట్ రెస్టోరేషన్ ఎ పాత్ టు రికవరీ & వెల్ బీయింగ్'
3. ప్రపంచ నీటి దినోత్సవం థీమ్: 'నీటి వనరుల పునరుద్ధరణ'
4. 2021 పర్యావరణం దినోత్సవం థీమ్- ''ఎకో సిస్టమ్ రెస్టోరేషన్''

12. **2021 జీవ వైవిధ్య సదస్సు చైనాలోని ఏ నగరంలో జరిగింది?**
1. బీజింగ్ 2. షాంఘై
3. కుమింగ్ 4. జాన్ జియాంగ్

సమాధానాలు			
1.2	2.1	3.4	4.3
5.4	6.2	7.3	8.4
9.2	10.3	11.1	12.2
13.1	14.4	15.4	

1. **ఆవరణ వ్యవస్థల క్రమానుగత శ్రేణిలో ఉన్నత స్థితి ఏది?**
1. ఆవరణ 2. బయోస్పియర్
3. బయోమ్స్ 4. ల్యాండ్‌స్కేప్

2. **ఆవరణ వ్యవస్థలో దోమలు, ఈగలను ఏ విధంగా పేర్కొంటారు?**
1. పరాన్న జీవులు
2. విచ్చిన్నకారులు
3. ఉత్పత్తిదారులు
4. వినియోగదారులు

3. **కింది వాటి అవక్షేపన జీవ భౌమావరణ చక్రం ఏది?**
1. ఆక్సిజన్ వలయం
2. నైట్రోజన్ వలయం
3. కార్బన్ వలయం
4. సల్ఫర్ వలయం

4. **సముద్రంలో ఉండే కార్బన్ కర్బరాల్లో ఏ రూపంలో నిల్వ ఉంటుంది?**
1. కాల్షియం క్లోరైడ్
2. కాల్షియం ఆక్సలేట్
3. కాల్షియం కార్బోనేట్
4. కాల్షియం నైట్రేట్

5. **వేటిని కార్బన్ సింక్‌లుగా పేర్కొంటారు?**
1. సముద్రాలు 2.మహాసముద్రాలు
3. పెద్ద సరస్సులు 4. పైవన్నీ

6. **మొక్కలు ఏ రూపంలో ఉన్న నత్రజనిని మాత్రమే వినియోగించుకుంటాయి?**
1. నైట్రోజన్ 2. నైట్రేట్స్
3. నైట్రైట్స్ 4. నైట్రోజన్ ఆక్సైడ్స్

7. **లెగ్యూమ్ మొక్కల్లో నత్రజని స్థిరీకరణ జరిపే బ్యాక్టీరియా?**
1. నైట్రోజనోమోనాస్
2. నైట్రోబాక్టర్ 3. రైజోబియం
4. సూడోమోనాస్

8. **జీవ సంబంధ పద్ధతిలో నైట్రోజన్ ఎంత శాతం వినిమయం జరుగుతుంది?**
1. 60 శాతం 2. 70 శాతం
3. 80 శాతం 4. 90 శాతం

9. **కింది వాటిలో నైట్రోజన్ స్థిరీకరణ చేసే వాయురహిత బ్యాక్టీరియా?**
1. అజటోబాక్టర్ 2. బాసిల్లస్
3. రోడోస్పైరిల్లం 4. అజోమోనాస్

10. **స్ట్రాటోస్పియర్‌లో ఉన్న ఆక్సిజన్‌ను ఏ కిరణాలు భూమిని చేరకుండా అడ్డుకుంటుంది?**
1. ఎక్స్ కిరణాలు
2. రేడియో తరంగాలు
3. అతినీలలోహిత కిరణాలు
4. ఇన్‌ఫ్రారెడ్ కిరణాలు

11. **అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల ఎక్కువగా ఏ వాయువు వాతావరణంలోకి చేరుతుంది?**
1. సల్ఫర్ 2. ఫాస్ఫరస్
3. నైట్రోజన్ 4. కార్బన్

12. **ఏదైనా ఒక జాతి జీవుల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏ విధంగా పిలుస్తారు?**
1. సినికాలజీ 2. అటెకాలజీ
3. డమోగ్రఫీ 4. పాలిగ్రఫీ

13. **జీవావరణంలో నైట్రోజన్ ప్రధానంగా నిల్వ ఉండే ప్రాంతం?**
1. వాతావరణం 2. సముద్రాలు
3. జీవజాతులు 4. శిలలు

14. **జీవావరణంలో ఫాస్ఫరస్ ఎక్కువగా నిల్వ ఉండే ప్రాంతం?**
1. వాతావరణం 2. సముద్రాలు
3. జీవజాతులు 4. శిలలు

15. **ఆవరణ వ్యవస్థలో పోషకాలు జీవులకు, పరిసరాలకు మధ్య చక్రీయంగా బదిలీ అయ్యే విధానాన్ని ఏ విధంగా పిలుస్తారు?**
1. భూ విజ్ఞాన వలయం
2. భూ రసాయన వలయం
3. భూజీవ వలయం
4. జీవ భూరసాయన వలయం

సమాధానాలు			
1.2	2.1	3.4	4.3
5.4	6.2	7.3	8.4
9.2	10.3	11.1	12.2
13.1	14.4	15.4	

1. **హైడ్రార్క్ ఆవరణ అనుక్రమణంలో మొదటి దశ ఏది?**
1. మొక్కలు మునిగి ఉండే దశ
2. మొక్కలు తేలియాడే దశ
3. పయనీర్ దశ
4. రీడ్‌స్వాంప్ దశ

2. **ఏ ఆవరణ అనుక్రమణలను జెరార్క్‌గా పిలుస్తారు?**
1. బురద నేలపై 2. రాళ్లపై
3. ఇసుకపై 4. నీటిపై

3. **జతపరచండి.**

1. హైడ్రోఫైట్స్	ఎ. శిలలపై పెరిగే మొక్కలు	1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. హాలోఫైట్స్	బి. ఇసుకపై పెరిగే మొక్కలు	2. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
3. సమ్మోఫైట్స్	సి. ఉప్పునీటిలో పెరిగే మొక్కలు	3. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
4. లిథోఫైట్స్	డి. నీటిలో పెరిగే మొక్కలు	4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

4. **రాళ్లపై జరిగే ఆవరణ క్రమంలో మొదటి దశ?**
1. పయనీర్ దశ
2. ఫోలియోనిక్ లైకెన్ దశ
3. మాస్ దశ 4. పొదల దశ

5. **ఎల్లప్పుడూ నిలువుగా ఉండే ఆవరణ వ్యవస్థ పిరమిడ్?**
1. సంఖ్యా పిరమిడ్
2. ద్రవ్యరాశి పిరమిడ్
3. శక్తి పిరమిడ్ 4. ఏదీకాదు

6. **ఏ ఆవరణ వ్యవస్థలో ద్రవ్యరాశి పిరమిడ్ తలకిందులుగా ఉంటుంది?**
1. అటవీ ఆవరణ 2. గడ్డి ఆవరణ
3. కొలను ఆవరణ 4. పైవన్నీ

7. **అడవి ఆవరణ వ్యవస్థలోని సంఖ్యా పిరమిడ్ ఏ ఆకారంలో ఉంటుంది?**
1. నిలువుగా 2. తలకిందులుగా
3. ఎల్లప్పుడూ నిలువుగా
4. స్పిండల్ ఆకారంలో

8. **ఆవరణ వ్యవస్థ పిరమిడ్‌లను తయారు చేసినవారు?**
1. ఒడమ్ 2. ఛార్లెస్ ఎల్టన్
3. రైటర్ 4. నికల్సన్

9. **ఆకుపచ్చ మొక్కలు-సీతాకోక చిలుక-కప్ప- పాము-గద్ద అనే ఆవరణ వ్యవస్థ ఆహారపు గొలుసు ఏ వ్యవస్థను సూచిస్తున్నాయి?**
1. గడ్డి ఆవరణ 2. అడవి ఆవరణ
3. సముద్ర ఆవరణ 4. బురద ఆవరణ

10. **మొక్కలు- జంతువులు- బ్యాక్టీరియా/శిలీంధ్రాలు ఏ ఆహారపు గొలుసును సూచిస్తున్నాయి?**
1. గడ్డి ఆవరణ వ్యవస్థ
2. అడవి ఆవరణ వ్యవస్థ
3. పుతికాహార
4. బురద ఆవరణ వ్యవస్థ

11. **కింది వాటిలో అత్యంత స్థిరమైన ఆవరణ వ్యవస్థ?**
1. గడ్డి ఆవరణ 2. అడవి ఆవరణ
3. ఎడారి ఆవరణ
4. మహాసముద్ర ఆవరణ

12. **కింది వాటిలో కృత్రిమ ఆవరణ వ్యవస్థ?**
1. కొలను 2. పంట భూమి
3. అడవి 4. మాంగ్రూవ్స్

13. **నేచురల్ స్కావెంజర్స్‌గా వేటిని పేర్కొంటారు?**
1. సూక్ష్మజీవులు 2. పక్షులు
3. మానవులు 4. జంతువులు

14. **ఆహార శృంఖంలోని ప్రతి పోషక స్థాయిలో ఎంత శక్తి వినియోగించబడుతుంది?**
1. 50 శాతం 2. 30 శాతం
3. 80 శాతం 4. 10 శాతం

సమాధానాలు			
1. 3	2. 2	3. 4	4. 1
5. 3	6. 3	7. 4	8. 2
9. 4	10. 3	11.4	12. 2
13. 1	14. 4		

1. **ఆవరణ వ్యవస్థ స్థిరత్వాన్ని సూచించే వైవిధ్యత ఏది?**
1. జన్యు వైవిధ్యత
2. జాతి వైవిధ్యత
3. ఆవరణ వ్యవస్థ వైవిధ్యత
4. పైవన్నీ

2. **భూ మధ్యరేఖ నుంచి ధ్రువాలపైపు వెళ్లే కొలది జాతుల వైవిధ్యత..?**
1. పెరుగుతుంది 2. తగ్గుతుంది
3. స్థిరత్వం 4. ఏదీకాదు

3. **జీవుల సముదాయాల సాదృశ్య సూచికను తెలుసుకోవడానికి ఏ వైవిధ్యతను ఉపయోగిస్తారు?**
1. ఆల్ఫా 2. బీటా
3. గామా 4. పైవన్నీ

4. **ఉపరితల జలవనరుల్లో హైడ్రిల్లా, సెరాటో ఫిల్లం పెరుగుదల ఏ నీటిని సూచిస్తుంది?**
1. కఠిన జలం 2. స్వచ్ఛమైన నీరు
3. కలుషిత జలం 4. భార జలం

5. **జిస్నోలా, కారియోఫిల్లం, లామియేసి కుటుంబ మొక్కల పెరుగుదల నేలలో ఏ ఖనిజ లవణం ఉనికిని తెలుపుతాయి?**
1. ఇనుము 2. సిలికా
3. జింక్ 4. రాగి

6. **ఈక్విసిటమ్ ఆర్వెన్స్ పెరుగుదల ఏ ఖనిజ లవణం ఉనికిని పేర్కొంటుంది?**
1. అల్యూమినియం 2. ఇనుము
3. బంగారం 4. మాంగనీసు

7. **లారెక్స్ అడవులు ఎక్కువ ఏ రాయి మీద పెరుగుతాయి?**
1. గ్రానైట్ 2. బసాల్ట్
3. అల్మాస్టర్ 4. సున్నపురాయి

8. **డైనేరియా ఎప్లాంట్, రాక్సెల్లా అనే రెండు లైకెన్‌లు ఏ కాలుష్యాన్ని సూచిస్తాయి?**
1. జల కాలుష్యం 2. నేల కాలుష్యం
3. వాయు కాలుష్యం
4. శబ్ద కాలుష్యం

9. **భారతదేశాన్ని మొత్తం ఎన్ని భూ భౌగోళిక ప్రాంతాలుగా విభజించారు?**
1. 8 2. 10 3. 12 4. 16

10. **ప్రపంచంలో అత్యంత జీవ వైవిధ్యం గల దేశాలు ఎన్ని ఉన్నాయి?**
1. 10 2. 12 3. 17 4. 18

11. **'ది గ్రేట్ ఇండియన్ బస్టర్డ్' పక్షులు భారత్‌లో ఏ జీవ భౌగోళిక ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తాయి?**
1. పశ్చిమ కనుమలు
2. తూర్పు కనుమలు
3. సెమీ శుష్క మండలం
4. ఎడారి ప్రాంతం

12. **రణతంబోర్ జాతీయ పార్కు ఏ రాష్ట్రంలో ఉంది?**
1. కర్ణాటక 2. మధ్యప్రదేశ్
3. రాజస్థాన్ 4. ఉత్తరాఖండ్

సమాధానాలు			
1.2	2.2	3.2	4.1
5.4	6.3	7.4	8.3
9.2	10.3	11.4